MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 27 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

క్రైమ్ మిర్రర్ ప్రత్యేక కథనం

# విఘ్నేశ్వర జననం
# సకల పాప హరణం




‘ఓం గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనాముపమశ్రవస్తమం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆన నృణ్వన్నూతిబిన్సీ దసాదనం’

## వినాయక జననం..

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు. అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల ‘గజాననుడు’గా పేరు పొందాడు.

2లో

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి





8లో

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

- 2 పరారీలో ఉండగా 10 మంది ని అరెస్ట్ చేసిన పోలీసులు
- 1350 గ్రాముల గంజాయి, 22 గంజాయి చాక్లెట్లు, 8 సెల్ ఫోన్స్, మూడు మోటార్ సైకిల్ స్వాధీనం
- కేసును సేదించిన వారిని అభినందించిన డీఎస్పి
- మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి మీడియాకు వివరాలు వెల్లడించిన డీఎస్పి రాజశేఖర్ రాజు

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు అర్థికంగా ఎదగాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి
- వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
- టేకులపల్లిలోని మహిళ ప్రాంగణం ను సందర్శించి, టైలరింగ్, కంప్యూటర్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ , డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

5లో

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నిధులతో రెండు హాస్టల్ భవనాల నిర్మాణం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఎవరో కట్టిన ఇంటికి సున్నం వేసి.. తామే కట్టించామని గొప్పలు చెప్పుకునే చందంగా మారింది. ఆంక్షలు, ఇనుప కంచెల నడుమ ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించిన రేవంత్‌రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నిర్మించిన రెండు హాస్టల్ భవనాలను ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి, నిర్మాణాలు చేపట్టిన భవనాలను ప్రారంభించి ప్రజాపాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో నిధుల వరద పారిస్తారని విద్యార్థులు, ప్రొఫెసర్లు ఆశగా ఎదురు చూశారు. కానీ సీఎం మాత్రం యూనివర్సిటీని ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికి వెళ్లిపోయారు. ప్రభుత్వం నుంచి ఏం చేస్తామో కూడా చెప్పకుండా సమస్యలు తీరుస్తామని నోటి మాట చెప్పి అక్కడి నుంచి జారుకున్నారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేసి.. ఉద్యమకాలాన్ని తలపిస్తూ పర్యటించిన రేవంత్‌రెడ్డి యూనివర్సిటీకి చేసిందేమీ లేదని విద్యార్థులు చెప్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రెండు హాస్టల్ భవనాలను ప్రారంభించడానికి సీఎం రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. సీఎం పర్యటన ఆసాంతం శంకుస్థాపనలకే పరిమితమైందని ఎద్దేవా చేస్తున్నారు. గొప్ప గొప్ప మాటలు మాట్లాడటానికి క్యాంపస్‌కు వచ్చారా అంటూ నిలదీస్తున్నారు. యూనివర్సిటీలో వసతుల కల్పనకు కనీసం వినతులను సైతం స్వీకరించడానికి నిరాకరించిన సీఎం.. ప్రపంచ స్థాయిలో ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

ఓయూలో రెండు హాస్టల్ భవనాలను నిర్మించేందుకు నాటి కేసీఆర్ ప్రభుత్వం రూ.80 కోట్ల నిధులను విడుదల చేసింది. రెండు భవనాలకు అప్పటి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ 2023లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అప్పటి విద్యా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డికి భవనాల నిర్మాణ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పగించింది. కేటీఆర్, హరీశ్ పర్యవేక్షణలో నిర్మాణ పనులను రెండేండ్లలో పూర్తి చేశారు. ఈ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్సీ సురభి వాణీదేవి సహా పలువురు తమ నిధులను కేటాయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పూర్తైన భవనాలను సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించి, ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి పాటు పడతామని గొప్పలు చెప్పుకుంటున్నారని విద్యార్థులు ఎద్దేవా చేస్తున్నారు. రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన భవనాలు, ఫ్లైఓవర్లన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించినవేనని, సొమ్మొకరిది.. సోకొకరిదనే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుందని విమర్శిస్తున్నారు. రెండేండ్లలో బీఆర్ఎస్ నిధులతో చేపట్టిన నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు చేసి తమ ఖాతాలో వేసుకోవడమే సరిపోతున్నదని ఆరోపిస్తున్నారు.

# "విఘ్నేశ్వర జననం- సకల పాప హరణం"

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి 'మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని' కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, 'మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో 'తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

**"సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక!'**

ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు.

అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండి' అన్నాడు.

**వినాయక మహత్యం..**

ఒక శుభముహూర్తాన శ్రీకృష్ణుడు సత్యభామనీ, జాంబవతినీ పెళ్లి చేసుకున్నాడు. దానికి వచ్చిన దేవాది దేవతలు, ఋషులు



శ్రీకృష్ణునితో 'స్వామీ! మీరు సమర్థులు కనుక నీలాపనిందలు తొలగించుకున్నారు. మాబోటి అల్పుల మాటేమిటి?' అన్నారు. శ్రీహరి వారియందు దయతలిచి 'భాద్రపద శుద్ధ చవితిరోజు ప్రమాదవశాన చంద్ర దర్శనం అయినా, ఆ రోజు ప్రొద్దున గణపతిని యథావిధిగా పూజించి, శ్యమంతకమణి కథను విని పూజాక్షతలు తలమీద వేసుకుంటే ఎటువంటి అపనిందలు పొందరు గాక' అని ఆనతీయగా దేవతలు, మునులు సంతోషించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు దేవతలు, మహర్షులు, మనుష్యులు, అందరూ తమ తమ శక్తి కొద్దీ గణపతిని పూజించి తమ తమ కోరికలను నెరవేర్చుకుంటూ సుఖంగా ఉన్నారు ' అని సూతముని శౌనకాది మునులతో చెప్పారు. ఇది వినాయక మహత్యం.

**వినాయక నిమజ్జనం...**

గణేష్ విసర్జన్ పండుగ ముగింపును సూచిస్తుంది, అలాగే భూమిపై ఉన్న ప్రతిదీ చివరికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రకృతి అంశాలతో విలీనం అవుతుందనే వాస్తవాన్ని సూచిస్తుంది. ఇది వినాయకుడి జన్మ చక్రాన్ని కూడా సూచిస్తుంది – ఆయన మట్టి నుండి జన్మించి ఆ రూపంలోనే తిరిగి వస్తాడు. అక్షరాలా చెప్పాలంటే, ఆయన తన భక్తులతో 7 నుండి 10 రోజులు గడిపిన తర్వాత తన స్వర్గపు నివాసానికి తిరిగి వెళ్తున్నాడు.

# ఆర్టీసీ బస్సులో మంటలు

**తప్పిన పెను ప్రమాదం**

మెహిదీపట్నం ఆగస్టు 26: బస్సు స్టార్ట్ చేసే సమయంలో ఇంజన్‌లో మంటలు వచ్చి దగ్ధమైన ఘటన మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే సరికి బస్సు సగభాగం పూర్తిగా కాలిపోయింది.వివరాల్లోకి వెళితే మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం మెహిదీపట్నం నుంచి మొయినాబాద్ వెళ్లాల్సి ఉంది. మెహిదీపట్నం పిల్లర్ నంబర్ 9 సమీపంలో బస్సును డ్రైవర్ జునైద్ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించగా ఇంజన్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బయటకు వచ్చేశాడు. ఈ సమయంలో బస్సులో ఎవరూలేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు వచ్చే సరికి బస్సు ముందు భాగం పూర్తి కాలి బూడిదయ్యింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పోకిరీల ఆగడాలు

**యువతిని నెమలి ఈకతో తాకిన ఆకతాయిలు**

మాదాపూర్, ఆగస్టు 26: నగరంలో శాంతి భద్రతలు క్షీణించాయి. పోలీసుల వైఫల్యంతో పోకిరీల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. కళాశాలలో టీటీ కోసం వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా వెనకాల కూర్చున్న ఓ యువతిని బోరబండకు చెందిన ముగ్గురు ఆకతాయిలు నెమలి ఈకతో అసభ్యంగా తాకుతూ వెళ్లారు. ఈ వీడియో ఎక్స్‌లో వైరల్ కావడంతో పోలీసులు ఆకతాయిలపై చర్యలు తీసుకున్నారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు ముగ్గురు ఆకతాయిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. మైనర్లు కావడంతో కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేసి పంపించినట్లు తెలిపారు.

# రెండు రోజుల్లో మోస్తరు వాన

రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉన్నట్లుగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠంగా 9.3 మి.మీ వర్షపాతం నమోదు కాగా, సెంట్రల్ యూనివర్సిటీ, చాంద్రాయణగుట్ట, రాజేంద్ర నగర్ పరిసర ప్రాంతాలతోపాటు, నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి చిరుజల్లులు కురిశాయి. ఇక ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 33.8డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 22.3డిగ్రీలు, గాలిలో తేమ 45.6శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



# అర్హత కలిగినా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- గ్రామంలో పేరకపోయినా సమస్యలను తక్షణం పరిష్కరించాలి
- సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్

**భువనగిరి, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** అర్హత ఉండి ఇందిరమ్మ ఇండ్లు రాని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గ్రామంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణం ప్రభుత్వము స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి పంచాయతీ కార్యదర్శికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఇంక 30, 40 మందికి పైగా ఇల్లు లేని పేదలు ఉన్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా రాజకీయాలు చేస్తున్నారని ఇప్పటికైనా అర్హత ఉన్న పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. గతం నాలుగైదు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం దరఖాస్తు పెట్టుకొని ఎదురు చూస్తున్నారని ప్రభుత్వ హామీ ప్రకారం పెన్షన్ పెంచి నూతన పెన్షన్లు కూడా ఇవ్వాలని అన్నారు. గ్రామంలో వివిధ వార్డులలో ఇంకా మురికి కాలువలు,



వీరి లైట్లు, సిసి రోడ్ల సమస్య ఉన్నదని అన్ని వార్డులలో రోడ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చీమల కొండూరు నుండి మస్తానపల్లికి, చొల్లేరుకు బీటీ రోడ్ల నిర్మాణం చేయాలని అన్నారు. ఇంకా ప్రభుత్వము భూమిలేని పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఆత్మియ భరోసా పథకము, గ్యాస్ సబ్సిడీ, మహిళా రుణాలు ఇచ్చి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బోడ అంజనేయులు , సభ్యులు రాగుల పోషయ్య, కిష్టయ్య, గ్రామ ప్రజలు రచ్చ ఆంజనేయులు, గోపాల్, మోలుగు రాములు, కూనూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో దళిత కాలనీ లో ఉన్న రాచకాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి,పేదల ఆరోగ్యాలు కాపాడాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్ లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జమ్మికుంట నుండి పెద్ద చెరువు వరకు నీటి ప్రవాహం తో వెళ్ళే రాచకాలువ నేడు గ్రామ పంచాయతీ మురికి కాలువల నీరు వల్ల దుర్వాసన, మురుగు నీరు నిల్వ తో, దోమలు,పందుల స్వైరవిహారం చేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కాలువ కు ఒక ప్రక్క స్కూల్,మరో వైపు సింగిల్ విండో బ్యాంకు ఉన్నాయని,దళిత కాలనీ వాసుల నివాస గృహాల మధ్య అసౌకర్యంగా ఉండడమే కాకుండా ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని అన్నారు.అరకిలోమీటర్ పొడవుగా ఉన్న ఈ డ్రైనేజీకి స్థానిక శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు చొరవ చూపి, మురికి కాలువల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించాలని



డిమాండ్ చేశారు .లేని పక్షంలో ప్రజలందరిని సమీకరించి ఆందోళన చేపట్ట వలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు నాతి వెంకట్రామయ్య, అరూరు దుర్గయ్య ,సుర్కంటి మోహన్ రెడ్డి, ఆడపు రమేష్, ఆరూరి నరసింహ, మామిడి రాములు, దేశభోయిన నరసింహ, కందాటి పాపిరెడ్డి ,నర్సిరెడ్డి, గడ్డం చంద్ర రెడ్డి ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులని ప్రతిష్టించాలి: సిఐ సందీప్ కుమార్

- నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బందికి మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులని ప్రతిష్టించాలని నేరేడ్మెట్ సిఐ సందీప్ కుమార్ పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళవారం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మట్టి వినాయకులను ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి హాని కలగదని తెలిపారు. మట్టి వినాయకుల వలన నిమజ్జన సమయంలో చెరువులలో నీరు కూడా కలుషితం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకులని ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# ముందస్తు వినాయక చవితి వేడుకలు

- ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య ఆధ్వర్యంలో



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తు గణేశుని ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులు పర్యావరణానికి హాని చేయని మట్టితో గణేశుని విగ్రహాలను స్వయంగా తయారు చేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రకాష్, రమ్యశ్రీ మరియూ త్రివేణి లు పాల్గొన్నారు.



# మరో రెండు రోజులు మోస్తరు వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లాలో రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ వివరించారు. మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారం పై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు. సహాయక చర్యల కోసం తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# తురక కాశ సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావిస్తా...

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- వినతి పత్రం అందజేసిన తురక కాశ నాయకులు

**భువనగిరి, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా తురక కాశలు ఎదురుకుంటున్నాటువంటి సమస్యలను గురించి వివరించారు. తురక కాశలకు సరైన గుర్తింపు లేకపోవడం వల ఇండ్లు, ఉపాధి, విద్య సరిగ్గా లేకపోవడం వలన అతి పేదరికాన్ని గడుపుతున్నారని క్లుప్తంగా వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికై అసెంబ్లీలో తురుక కాశల గళం వినిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.తురక కాశ సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావిస్తానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు కరీం, జిల్లా నాయకులు మొహమ్మద్ మజ్హర్, షేక్ మౌలానా, మొహమ్మద్ యాకుబ్, సయ్యద్ షరీఫ్ తదితరులు ఉన్నారు.



# బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసిన టిఆర్ఆర్ఎస్ జిల్లా కమిటీ

**సహితి మేడంను సన్మానించిన జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్**



**భువనగిరి, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని సహితి మేడం ని తన చాంబర్లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి భువనగిరి జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాల్ రాజ్,రత్నపురం పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు అంబటి అంజయ్య,గొలనుకొండ పాండు తదితరులు పాల్గొన్నారు.౦

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి ఉరుమడ్ల గ్రామంలోని వారి నివాసంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన సాగర్ల యాదయ్య, ఉయ్యాల యాదయ్య, జనపాల కుమార్,చిక్కుడు సందీప్, చిక్కుడు శ్రీదేవి, రూపని రమ్య, మర్రి రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ యం పి టి సి పోలగోని స్వామి ,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి, మేడబోయిన శ్రీను, బోయ స్వామి,వేలిమినేటి హరి ప్రసాద్ గంగాపుర%శీ% వెంకన్న, రూపని నర్సింహ, మర్రి యాదయ్య, మందుగుల కుమార్,పల్లపు రామకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.



# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి**




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్టీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీజే బృందం



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )ఆగస్టు 26:** మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (MPJ) అధ్యక్షులు షేక్ ఖాసిం, తన బృందంతో కలిసి నూతన కలెక్టరేట్లో, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ ముజాహిద్ను మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అధికారి ముజాహిద్ కూడా సంస్థ ప్రతినిధులతో సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఎ. గఫార్, కోశాధికారి ఎం.డి. హకీమ్, కార్యదర్శి సయ్యద్ రఫీ, సభ్యులు ఎం.డి. పాషా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మించిన చర్చిని కూల్చివేయాలి విహెచ్పి ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి కి వినతి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అక్రమంగా చర్చీ నిర్మించి అన్యమత ప్రచారం చేస్తున్నారు. గ్రామ కంఠానికి చెందిన భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వృద్ధులకు, వికలాంగులకు బిర్యానీ, వళ్ళు నొప్పులకు నూనెలు, మాత్రలు ఇచ్చి వారితో ప్రార్థనలు చేయిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ కంఠ భూమిలో నిర్మితమైన క్రైస్తవ పార్థన మందిరాన్ని కూల్చివేయాలి అని సంస్థాన్ నారాయణపురం గ్రామ కార్యదర్శి కి మండల విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ మండల ఉపాధ్యక్షులు రాసామళ్ళ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ,వి. హెచ్. పి కార్యకర్తలు కిషోర్,మంజునాథ్ రెడ్డి, చెదురువెల్లి సాయి,ఏనుగు శివ, పాలకూర్ల నాగరాజు,బొంగు మధు,కడారి నరేష్, బోయిని కిరణ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు

## పగిలిపోయిన పైప్ లైన్ మరమ్మత్తులు చేసి

**ప్రజల దాహార్తిని తీర్చాలని వినతి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బిజెపి నాయకులు బొడ్డుపల్లి వెంకటయ్య, కల్వకోలు యాదగిరి లు మంగళవారం పంచాయతీ కార్యదర్శి శరత్ కు వినతి పత్రం అందజేశారు. వాగులో ఉన్న తాగునీటి బోరు పైప్ లైన్ పాత రైస్ మిల్లు దగ్గర పగిలి పోవటంతో తాగు నీరు వృధాగా పోతుందని వాపోయారు. అదేవిధంగా గ్రామం లోని 9వ వార్డు ప్రజలకు ఇప్పటికీ మంచినీటి నల్లా కలెక్షన్ లు లేవని పేర్కొన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా మంచినీటి కష్టాలు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ నిధులు సుమారు రూ. 2,80,000 లతో పైప్ లైన్ నిర్మించినప్పటికి మేన్ పైప్ లైన్ దగ్గర గేట్ వాల్ కనెక్షన్ ఇవ్వకపోవడం తో పైప్ లైన్ వృధాగా మిగిలిపోయిందని తెలిపారు. ఇట్టి విషయం పై తగిన చర్యలు తీసుకుని వెంటనే పైప్ లైన్ కు కనెక్షన్ ఇప్పించి 9వార్డు ప్రజల దాహార్తిని తీర్చాలని వారు కోరారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) ఆగస్టు -26:** మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటిషీయన్, మగ్గం వర్క్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు. దనానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కస్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.



## నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నేలకొండపల్లిలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని 300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సొసైటీ అధ్యక్షులు వేటుకూరి వెంకట రామారావు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ సెక్రెటరీ గెల వెంకటరమణ గుప్తా కోశాధికారి ద%శీ%డ రవీంద్రబాబు వల్లం చెట్ల భాస్కర్ రావు వెల్లంపల్లి శ్రీనివాసరావు గెల్ల జగన్మోహన్రావు చెట్ల భాస్కర్ రెడ్డి వాసం లక్ష్మయ్య ఎలమద్ది లెనిన్ పొనగాని శ్రీనివాసరావు ఎర్ర సైదయ్య పచ్చ తిరుపతయ్య మందడపు వెంకటేశ్వర్లు షేక్ ఖాసిం సాహెబ్ కనపర్తి కోటేశ్వరరావు బండారుపల్లి నాగేశ్వరావు దేవరశెట్టి లక్ష్మణరావు రాయల్ రమేష్ గంజికుంట్ల వెంకన్న కటికోళ్ల చిన్నికృష్ణ కనపర్తి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.


## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం మంచి పరిణామమని, రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్లా వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## చోటా స్కూల్, వెలాంకిని గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు

**చౌటుప్పల్, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చోటా స్కూల్, వెలాంకిని గ్లోబల్ స్కూల్‌లలో గణేష్ చతుర్థి పండుగను ఆహ్లాదకరంగా, భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ పండుగ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానాచార్యురాలు క్రాంతి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందంగా గణేశుడి విగ్రహాన్ని అలంకరించి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి అర్థశ్లోకాలు, పాటలు, నృత్యాలు, నాటికలతో పండుగ సంబరాలను మరింత విశేషంగా చేసారు. పాఠశాలలో పిల్లలు సిద్ధం చేసిన చేతి పని గణపతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రధానాచార్యురాలు క్రాంతి మాట్లాడుతూ, "గణేష్ చతుర్థి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది జీవితం, జ్ఞానం మరియు శ్రేయస్సు యొక్క మార్గాన్ని సూచించే పర్వదినం. ఈ పండుగ ద్వారా మనం అడ్డంకులను తొలగించుకొని విజయం వైపు పయనించాలనే సంకల్పం తీసుకోవాలి" అని అన్నారు. ఈ పండుగ మన జీవితాలలో ఆనందాన్ని, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు.





# మట్టి గణపతులతో ప్రకృతికి రక్షణ : బృంగి ఆనంద్ కుమార్

**చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వినాయక చవితి మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ అని, ప్రతి సంవత్సరం కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతోందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ అన్నారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యమైన పర్యావరణాన్ని అందించాలంటే వినాయక చవితి పండగ రోజు మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని ఆయన సూచించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతులను మాత్రమే పూజిద్దాం పర్యావరణహితమైన పద్ధతిలో ఉత్సవాలను జరుపుకుందామన్నారు. వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్య ఇవ్వాలన్నారు. వినాయకుని పండుగ సందర్భంగా మట్టితో తయారుచేసిన 400 వినాయక విగ్రహాలను అందించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, చేయూత ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు, శేఖర్, గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి, కిషన్, ముత్యాలు, రవి, భాస్కర్ రెడ్డి, వీరేష్, కృష్ణ, ప్రసాద్, ప్రవీణ్, శ్రీనివాసులు, ఉన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులలో మురికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను, రోడ్డుకు ఆనుకుని ఉన్న పిచ్చి మొక్కలను స్వయంగా దగ్గరుండి తొలగించారు. ఆనంతరం వార్డులలోని ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వర్షాల వల్ల వార్డులలోని చెత్తను ప్రతిరోజు శుభ్రం చేస్తూ దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వన మహోత్సవంలో భాగంగా గచ్చు బావి రోడ్లో నాటుతున్న మీడియా ప్లాంటేషన్ మొక్కలను, పార్క్ లను పర్యవేక్షించారు. కమిషనర్ వెంట సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది

**శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 26 (క్రైమ్ మిర్రర్) :** సేవా కార్యక్రమాల్లో శ్రీరంగం ఫౌండేషన్ ప్రజల సహాయార్థం ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2, బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం... అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు



**బాలానగర్, ఆగస్ట్ 26 (క్రైమ్ మిర్రర్) :** అతివేగంగా వచ్చిన లారీ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం పార్ని, మధు గోపాల్(26) అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మూసాపేట్ వై జంక్షన్ నుండి సోమవారం రాత్రి 12 గంటల సమయంలో బాలానగర్ ఎక్స్ రోడ్ దారిలో వెళ్తుండగా యూపీ67ఏటి1708 లారీ అతివేగంగా స్కూటీపై దూసుకెళ్లగా మధు గోపాల్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పార్ని అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలైన పార్ని ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, మృతి చెందిన మధు గోపాల్ ను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఢీకొన్న లారీని పోలీస్ స్టేషన్కు తరలించి, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి చేటు

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు తమ తమ వినాయక మండపాల్లో మట్టి మీ నాయకులను ప్రతిష్ఠించి పూజించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ద్వారా చేసిన వినాయకుల ను ప్రతిష్టించడం వల్ల నిమజ్జనం చేసినప్పుడు నీటిలో కరగవు కనుక పర్యావరణానికి చేటు కలిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని సూచించారు. మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని, మన పండుగల్లోని పరమార్థం మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయుల నైపుణ్యానికి అద్దం పట్టిన టీ ఎల్ ఎం మేళా

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కేంద్రంలో టి.ఎల్.ఎం మేళాను మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్ పాల్గొని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రదర్శించిన బోధనాభ్యసన సామాగ్రిని పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్. రమాదేవి, కె.ఉదయ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. హనుమంతు, రఘుమారెడ్డి,సీఎచ్. అశోక్, మండల రిసోర్సు పర్సన్స్, ఉపాధాయిని,ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.ఈ మేళాలో మండల స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరచి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక చేయటం జరిగింది.





## మట్టి వినాయకులను పంపిణీ చేసిన నర్సింగ్ యాదవ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 26 (క్రైమ్ మిర్రర్) :** శేరీలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి మహంకాళి నగర్ లో పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకుని బిజెపి రాష్ట్ర నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ ప్రోత్సాహంతో బీజేపీ సీనియర్ నాయకుడు కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి నర్సింగ్ యాదవ్ మంగళవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్, విష్ణు, నరసింహారెడ్డి, రఘు, జ్యోతి, స్థానిక వాసులు పాల్గొన్నారు.

## యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఘనంగా పరిశుద్ధ మదర్ తెరిసా జయంతి

**అసోసియేషన్ అధ్యక్షులు యేసయ్య పాస్టర్**

**కోదాడ ఆగస్టు 26 ( క్రైమ్ మిర్రర్ ):** స్థానిక నయానగర్ బాప్తిస్టు చర్చి ఆవరణలో మదర్ తెరిసా 115 వ జయంతి. కోదాడ యూనిటెడ్ పోస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమయంలో దైవజనులు మాట్లాడుతూ అనేకమంది పేద అనారోగ్యంతో శ్రేణుల మధ్య సేవ చేసిన పుణ్యాత్మురాలని ఆ చేసిన సేవలు దేశ విదేశాల్లో ఎంతో శిర స్మరణీయమని కొనియాడారు ఇలాంటి మాతృమూర్తి మన దేశంలో మన పిల్లల మధ్య చేసిన సేవా గొప్పదని భారతదేశం గర్వించే విధంగా ఆమె సేవలు సాయిగా నిలిచి ఉంటాయని కొనియాడారు ఆమె సేవలను గుర్తించి దేశ ప్రభుత్వం ఆమెకు నోబెల్ గ్రహీత అవార్డు కట్టించి ఎంతో సత్కరించిందని ఆమెను మాదిరిగా చేసుకొని పేదలను కుష్ రోగలను అంటరాని వారిని వీధి పిల్లలను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు శ్రీమతి వంటిపాక జానకి ఏసయ్య, అసోసియేషన్ కోఆర్డినేటర్ ఎం సుందర్రావు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజారావు, నియోజకవర్గం సెక్రటరీ ఈ రాజేష్, కోదాడ టౌన్ అధ్యక్షులు కే. ప్రభుదాస్, అసోసియేషన్ యూత్ సభ్యులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్**

**వాజేడు, ఆగస్టు 26, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు, పేరూరు, మొరుమూరు గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్య సమస్యలతో వైద్యం కొరకు ఆసుపత్రిలో చేరి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థికంగా నష్టపోయినందుకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరైన లబ్ధిదారులకు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు పేరూరు గ్రామానికి చెందిన ఎస్.కె.నసీమ కు లక్ష 32 వేలు, చెరుకూరు గ్రామానికి చెందిన కాకర్లపూడి లావణ్య కు 60 వేలు, మొరుమూరు గ్రామానికి చెందిన బొదెబోయిన చంద్రశేఖర్ కు 37,500 లు, రాంపురం గ్రామానికి చెందిన ఇస్తారి కి 36 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సీఎం రిలీఫ్ అండ్ పేదలకు వరం అని, అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులకు ప్రతినెల ప్రతి మండలానికి సుమారు ఐదు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను కేటాయించడం



జరుగుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చొరవతో లబ్ధిదారులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరైనా అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ బాబు, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి, చెన్నం శ్రీను, పసుల లక్ష్మణ్, చెన్నం శ్రీనివాస్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 26 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు ఉపయోగపడే విధంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించమని, ఇప్పుడు అది నిరుపయోగంగా ఎందుకు ఉంటుందని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఉపయోగించుకున్నారని, కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, జంతువులు వ్యర్థాలతో, అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన



మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. తిరిగి మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్: విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**కూకట్ పల్లి, ఆగస్టు 26 (క్రైమ్ మిర్రర్) :** ప్రశాంత్ నగర్ ఐడిఏ, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ వంటి కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. ఈ సమస్యకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ చొరవతో సుమారు ?2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను సోమవారం ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్-స్టేషన్‌లో కొత్తగా 16 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.డీఈ



బోయిన్పల్లి గోపాలరావు ఇచ్చిన సమాచారం మేరకు, ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వేలాది మంది ప్రజలకు, వ్యాపార సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్‌ఈ సికింద్రాబాద్- గోపయ్య, ఎస్‌ఈ స్కాడా సర్కిల్- దిలీప్‌కుమార్, డీఈ బోయిన్పల్లి గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్ బాబు, డీఈ లైన్లు, డీఈ ఎంఆర్టీ, ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు, ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక అడుగు అని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మాడుగులపల్లి బీహార్ రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి మాడుగుల పల్లి మండలం పరిధిలోని గ్రామాలలో యువకులకు అలవాటు చేసి అమ్ముతున్న పదిమందిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు..ఈ క్రమంలోనే వీరికి గంజాయి అలవాటు ఉన్న మాడుగులపల్లికి చెందిన కొందరు వ్యక్తులు పరిచయం కాగా వారికి కూడా గంజాయిని బీహార్ రాష్ట్రం నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మాడుగులపల్లి మండలం పూసలపహాడ్ గ్రామానికి చెందిన కొండేటి యశ్వంత్ అలియాస్ చింటూ ను పరిచయం చేసుకొని మాడుగులపల్లి పరిసర గ్రామాల యువకులకు గంజాయిని అధిక ధరలకు అమ్ముతున్నారు అని తెలిపారు..

**ఎలా పట్టుకున్నారు..**

ఈనెల 25వ తారీకు నాడు రాజకుమార్ పటేల్ మరియు కొండేటి యశ్వంత్ లు గంజాయిని కోడెల శివ, బొల్లంపల్లి విష్ణు, బుర్రి లోకేష్, వంశీ, దైద సందీప్, పందిరి చరణ్ తేజ, మిర్యాల వివేకానందారెడ్డి, బుర్రి నవీన్ లకు అమ్మడానికి కొండేటి యశ్వంత్ అలియాస్ చింటూ తన ద్విచక్ర వాహనంపై మాడుగులపల్లి వద్ద ఉన్న పాత రైల్వే కోటర్స్ వద్ద గంజాయిని మరియు గంజాయి చాక్లెట్లను అందిస్తున్నాడు అని విశ్వసనీయమైన సమాచారం మేరకు మాడుగుల పల్లి పోలీస్ వారు వారిని పట్టుబడి చేసి వారి వద్ద నుండి 1350 గ్రాముల గంజాయి 22 గంజాయి చాక్లెట్లను, 8 సెల్ ఫోన్స్, మూడు మోటార్ సైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.. వారిలో బీహార్ రాష్ట్రం కి చెందిన సికిందర్ మరియు మిర్యాలగూడకు చెందిన షేక్ సమీర్ పరారీలో ఉన్నారన్నారు. మిగతా పది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైందని తెలిపారు...

**నేరస్తుల వివరాలు ఇలా ఉన్నాయి..**

1. కొండేటి యశ్వంత్ (21) తండ్రి గురువయ్య, ల్యాబ్ టెక్నీషియన్, మాడుగులపల్లి మండలం, పూసలపహాడ్ గ్రామం.
2. కోడెల శివ (23) తండ్రి వెంకటయ్య, మాడుగులపల్లి మండలం, పూసలపహాడ్ గ్రామం.
3. బొల్లంపల్లి విష్ణు(20) తండ్రి సైదులు, మాడుగులపల్లి మండలం, పూసలపహాడ్ గ్రామం.
4. బుర్రి లోకేష్ (20) తండ్రి రామలింగయ్య, మాడుగులపల్లి మండలం, దాచారం గ్రామం.
5. దైద సందీప్(24) తండ్రి శ్రీను, మాడుగులపల్లి మండలం, పూసలపహాడ్ గ్రామం.
6. గుండెబోయిన వంశీ(25) తండ్రి జానయ్య, మాడుగులపల్లి మండలం, పూసలపహాడ్ గ్రామం.
7. పందిరి చరణ్ తేజ్ (18), మాడుగులపల్లి మండలం, ఇందుగుల గ్రామం.
8. మిర్యాల వివేకానందారెడ్డి (29) తండ్రి కరుణాకర్ రెడ్డి, మాడుగులపల్లి మండలం, ఇందుగుల గ్రామం.
9. బుర్ర నవీన్ (24) తండ్రి మల్లయ్య, మాడుగులపల్లి మండలం, దాచారం గ్రామం.
10. రాజ్ కుమార్ పటేల్ (36) తండ్రి బలేసార్ పటేల్, బీహార్ రాష్ట్రం ఇట్టి కేసును సేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, మాడుగులపల్లి ఎస్ఐ ఎస్ కృష్ణయ్య, ఏఎస్ఐ లు నరసింహారావు, జాఫర్, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ ఎస్. సైదులు, ఎం. సైదిరెడ్డి, పి. అనిల్, ఎస్. ఆంజనేయులు, వై. యాదయ్య, జి. నరేష్, బి. సైదులు, వి. శ్రీను నాయక్, డ్రైవర్ సురేష్ లను మిర్యాలగూడ డిఎస్పి అభినందించారు...



## అందెల కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాపూర్ లో నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుని పాల్గొన్నాలని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యాలయాలుగా సరస్వతి శిశు మందిరాలు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్ర సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులకు విద్యతో పాటు సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశుమందిరాలని కేవలం చదువుకే పరిమితం కాకుండా ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కుందే వెంకటేష్, తోట అరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 2యేండ్లలో మునుగోడు సస్య శ్యామలం

**డీసీసీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ**



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 26(క్రైమ్ మిర్రర్):** చర్లగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపురం,చౌటుప్పల,మండల ప్రాంతం లో రైతాంగానికి సాగు నీళ్ల అందించేందుకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంజనీర్ బృందం, శాఖలా అధికారులచే నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు. శివన్నగూడెం నారాయణపురం, చౌటుప్పల,లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపురం మండలం వావిల్లపల్లి పరిధిలో ని గోసుగుండు అటవీ ప్రాంతంలో ఒకటిన్నర టీఎంసీ ల కేపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయర్ ను నిర్మించి అక్కడి నుండి చౌటుప్పల్ మండల పరిధిలో ని దేవలమ్మా నాగారం సమీపంలో 4 టీఎంసీ కాపాసిటి సామర్థ్యం గల మరో రిజర్వాయర్ ను నిర్మించి దాదాపు 65000 ఎకరాలకు పైగా సాగు నీళ్లు అందించవచ్చని, ఈ రిజర్వాయర్ ల కింద ఉన్నా లింక్ చెరువులను నింపి వందల ఎకరాలలో భూగర్భ జలాలు అభివృద్ధిలోకి వస్తాయని అన్నారు. ఇంద్రాసేన రెడ్డి నేతృత్వంలో రిటైర్ ఇంజనీర్ల బృందం గోసుగుండు ప్రాంతం లో పర్యటించి 1200 కోట్ల రూపాయలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదక పంపడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు కూడా శాఖ పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనారు ,కొద్దీ రోజులలోనే డిపిఆర్ కోసం అధికారుల బృందం సర్వే పనులు మొదలు పెట్టె అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రములో కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్ సీనియర్ నాయకులు కత్తుల లక్ష్మయ్య, జక్కిడి బాల్ రెడ్డి, సుర్వి ముత్యాలు, కురిమిద్దె గోపాల్, కోన్ రెడ్డి నరసింహ, ఉప్పల రాజయ్య, కొర్ర రాములు నాయక్, మొగుదాల అబ్బయ్య, ముత్యాల గాలయ్య కుమ్మరి పాల అంజయ్య, పాలకూర్ల సహదేవ, రసమళ్ళ కృష్ణాస్వామి, రేవనపల్లి బిక్షపతి, ముత్యాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.